పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ

పెద్దపల్లి : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

మంథని : నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, సెప్టెంబర్10: తెలంగాణ పోరాట స్ఫూర్తికి, మహిళా శక్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ అని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీర వనితగా ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. వీరవనితను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఆమె పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు .కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, డీఎంవో ప్రవీణ్‌కుమార్, జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతి రావు, డీవైఎస్‌వో సురేశ్, వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల నాయకుడు శంకర్ పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్ 10: రజక సంఘం నాయకులు పట్టణంలోని తిలక్‌నగర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి రమేశ్, కట్టా నరేంద్రాచారి, తాడూరి శ్రీమన్నారాయణ, భీమోజు సరేంద్రాచారి, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి అశోక్, కృష్ణ, జగదీశ్, మల్లయ్య, మెగిళి, లక్ష్మణ్, శ్రీనివాస్, మారయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. శాంతి నగర్ లోని సీపీఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, సీపెల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, జిల్లెల ప్రశాంత్, మోదుంపల్లి శ్రావణ్, నవీన్ పాల్గొన్నారు

ఓదెల, సెప్టెంబర్ 10: ఓదెల, కొలనూర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘ రాష్ట్ర నాయకుడు కొల్లూరి చందు, నాయకులు కొల్లూరి మధునయ్య, ఎనగందుల గోపాల్, తోటపల్లి రాజు. తోటపల్లి కుమార్, కొల్లూరి మధు, అంతగిరి సాయి పాల్గొన్నారు.

జూలపల్లి, సెప్టెంబర్ 10 : జూలపల్లిలో రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నగునూరి నారాయణ, శంక రయ్య, గంగిపెల్లి శ్రీనివాస్, గంగిపెల్లి భూమయ్య పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్, సెప్టెంబర్ 10: రజక సంఘం మండలాధ్యక్షుడు నిట్టూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహిం చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీరాజ మల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ ఐలమ్మ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. నాయకులు సూర శ్యాం, మైసయ్య, అంజయ్య, సంతోష్, కృష్ణ, ఓదెలు, మధురయ్య, రజకులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్10: కూనారం, పందిల్ల లో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో కూనారం మాజీ ఎంపీటీసీ కొల్లూరి రమారాజమల్లు, నాయకులు ధర్ముల రవి, శ్రీకాంత్, రామ్మూర్తి, హరీశ్, రమేశ్ పాల్గొన్నారు.

మంథని, సెప్టెంబర్ 10: చాకలి ఐలమ్మ వర్ధంతిని బీఆర్ఎస్ శ్రేణులు, మంథని రజక సంఘం నాయకులు వేర్వేరుగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మంథనిలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రజక సంఘం నేతలు సైతం ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, పట్టణాధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నేతలు వేముల లక్ష్మయ్య, మంథని లక్ష్మణ్, గొబ్బూరి వంశీ, అడిచర్ల సమ్మయ్య, ఆసిఫ్ ఖాన్, మల్లయ్య, రాజు, రజక సంఘం నేతలు పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, కొల్లూరి సమ్మయ్య, చంద్రగిరి లింగయ్య, కొండపర్తి బాపు, శంకర్ పాల్గొన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ-సురేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.

కమాన్‌పూర్, సెప్టెంబర్ 10 : మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్,పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, మచ్చగిరి రాము, గడప కృష్ణమూర్తి, జంగపల్లి కనుకయ్య, జంగపల్లి అజయ్ తదితరులున్నారు.

ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న కొప్పుల

చైతన్య స్ఫూర్తి చాకలి ఐలమ్మ

ధర్మారం, సెప్టెంబర్ 10: చైతన్య స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నంది మేడారం సింగిల్ విండా చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు అర్ధవెల్లి రాము, కాల్వ తిరుపతి పాల్గొన్నారు.

12, 26న సదరం శిబిరాలు

పెద్దపల్లి, సెప్టెంబర్10: దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ పరీక్షల నిర్వహనకు ఈనెల 12, 26న గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు డీఆర్డీవో ఆర్ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలొ తెలిపారు. 12న లోకోమోటర్, మెంటల్ ఇల్‌నెస్, 26న హియరింగ్, విజువల్ ఇంపియర్‌మెంట్ నిర్ధారణ పరీక్షలు ఉంటాయని వివరించారు. స్లాట్ బుకింగ్ రశీదు, ఆధార్‌కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఒరిజినల్ రిపోర్టులు, జిరాక్స్ వెంట తీసుకోనిరావాలని సూచించారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 10 : ఎవరైనా వేధించినట్లయితే అమ్మాయిలు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జెండర్ స్పెషలిస్టు స్వప్న పిలుపునిచ్చారు. రంగంపల్లిలోని మైనార్టీ కళాశాలలో మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఇన్‌చార్జి శ్రీలక్ష్మి, హెచ్ఎం మనోహర్‌రావు, షీ టీమ్ ఇన్‌చార్జి, ఏఎస్ఐ మల్లన్న, షీ టీమ్ సభ్యులు స్నేహలత, సంతోష్, భరోసా కో-ఆర్డినేటర్ ఆశ్రిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలవాలి

జూలపల్లి, సెప్టెంబర్ 10 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలవాలని పెద్దపల్లి ఎక్సైజ్ ఎస్ఐ సరిత సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం 'గంజాయి వద్దు-ఆరోగ్యం ముద్దు' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసలై ఆరోగ్యాన్ని, భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదు

ధర్మారం, సెప్టెంబర్ 10 : మండలంలో మంగళవారం టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు జిల్లా అధ్యక్షుడు సుంకిశీల ప్రభాకర్‌రావు తెలిపారు. అనంతరం టీఆర్‌టీఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుమ్మల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఈగం సంతోష్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు సురుకంటి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వైద్య భూమయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా శ్రీవిద్య, కార్యదర్శులుగా సీహెచ్ తిరుపతి, కే మల్లిక, టీ స్వప్న, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వైద్య విఠల్, పీ ప్రేమ్‌సాగర్ ఎన్నికయ్యారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762
PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

12న స్పాట్ అడ్మిషన్స్

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 10 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి 5 నుంచి తొమ్మిదో తరగతి వరకు మిగిలిన ఖాళీ సీట్లను ఎస్సీ బాలబాలికలకు తక్షణ ప్రవేశాలు కల్పించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటీజీ సెట్-2024, బీఎల్‌వీ సెట్-2024 పరీక్ష రాసి సీటు వచ్చి చేరనివారు, సీటు రాలేని ఎస్సీ బాల బాలికలు అర్హులని వివరించారు. చింతకుంట గురుకుల పాఠశాలలో నిర్వహించే స్పాట్ కౌన్సెలింగ్‌కు సీటు వచ్చిన కాపీ, పరీక్ష రాసిన హాల్ టికెట్, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని సూచించారు. ముందుగా ఎస్సీ దివ్యాంగులకు ప్రాధ్యాన్యమంటుందని తెలిపారు.

పోస్టర్ల విడుదల

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 10: లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని విశ్రాంతి భవన్‌లో మంగళవారం జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్లును విడుదల చేశారు. దాదాపు 100 ఆటోలపై అవగాహన స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐలు శ్రావణ్ కుమార్, వేణుగోపాల్, క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలురి అశోక్, సభ్యులు, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్10: గోదావరిఖలోని విఠల్ నగర్‌లో రేషన్ డీలర్ సురేశ్‌పై దాడి చేసిన కొత్తపల్లి శివ చరణ్‌పై ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి మద్దెల నర్సయ్య విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. కొత్తపల్లి శివ చరణ్ తాను విలేకరినంటూ రేషన్ డీలర్ సురేశ్‌పై దాడి చేసి, ఈ పాస్ యంత్రాన్ని ధ్వంసం చేశాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బుధవారం నుంచి షాపులు మూసివేసి నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజు, రాజమెగిళి, శంకర్, రవికుమార్, అభిలాష్, సారయ్య, కిషన్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌ను బెదిరించిన వ్యక్తిపై కేసు

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 10: పైవింక్లయిన్ వద్ద రేషన్ డీలర్ శివరాత్రి సురేశ్‌ను సోమవారం రాత్రి కొత్తపెల్లి శివచరణ్ కొట్టి బెదిరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం శివచరణ్‌పై కేసునమోదు చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శివ చరణ్ తాను పత్రిక విలేకరినని, బియ్యం కావాలని రేషన్‌షాప్‌లోకి అక్రమంగా ప్రవేశించి తనను కొట్టాడని, ఈ పాస్ మిషన్‌ను ధ్వంసం చేశాడని బాధితుడు ఫిర్యాదు చేశాడు. బాధితునికి రూ.25వేల నష్టం జరిగింది.

ముగ్గురి అరెస్ట్

జ్యోతినగర్, సెప్టెంబర్ 10: ఎన్టీపీసీ పోలీస్టేషన్ పరిధి గౌతమినగర్ ఏరియాలోని లూర్దునగర్‌లో దొంతిరెడ్డి ప్రతాప్‌రెడ్డికి చెందిన రెండున్నర తులాల బంగారు గొలుసు చోరీ చేసిన గోదావరిఖనికి చెందిన అతుకూరి శ్రీను, బెజ్జంకి పృథ్వీరాజ్, రేణుకుంట రవితేజను మంగళవారం అరెస్ట్ చేసినట్లు రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి ప్రతాప్‌రెడ్డి ఇంటి ముందు రోడ్‌లో ఆటోలో వచ్చి హారన్ సౌండ్ చేశారు. దీంతో ప్రతాప్ రెడ్డి వారిని మందలించగా అతడిని కొట్టి మెడలోంచి బంగారు గొలుసు లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ దగ్గర ఆటోలో వెళ్తున్న ఈ నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి బంగారు గొలుసు, ఆటోను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ పేర్కొన్నారు.

ఉద్యోగాలు ఇప్పించాలని వినతి

గోదావరిఖని, సెప్టెంబర్ 10: సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు తమకు సింగరేణిలో ఉద్యోగాలు ఇప్పించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. భాస్కర్‌రావు భవన్‌లో ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఉద్యోగ బాధితులు, యూనియన్ నాయకులు చక్రపాణి, కన్నం లక్ష్మీనారాయణ, పొన్నం సుదర్శన్ ఉన్నారు,

అక్రమ నిర్మాణాల జాబితా సిద్ధం చేయండి

- రూడా ఏర్పాటుకు సాధ్యసాధ్యాలు పరిశీలించండి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలు
- అభివృద్ధి పనులపై సమీక్ష

కోల్‌సిటీ, సెప్టెంబర్ 10: రామగుండం కార్పొరేషన్‌లో గతంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై చట్ట ప్రకారం చర్యలకు అంతా సిద్ధం చేయాలని, రుడా ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై నివేదికలు తయారు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. టీయూఎఫ్ ఐడీసీ ద్వారా రూ.100 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు, అమృత్ 2.0 కింద చేపట్టిన పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. అంతకుముందు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. భవిత సెంటర్‌ను సందర్శించి దివ్యాంగ పిల్లలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. బల్లియాలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నగర పాలక సంస్థ పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాని ఆదేశించారు. రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, ఆయా శాఖల అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

డీ అడిక్షన్ సెంటన్‌ను వినియోగించుకోవాలి

మ్యాపును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఫర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్, సెప్టెంబర్10: గోదావరిఖనిలో ప్రభుత్వ జనరల్ దవాఖానలోని డీ అడిక్షన్ సెంటర్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో కలిసి దవాఖానను కలెక్టర్ సందర్శించారు. డీ అడిక్షన్ సెంటర్‌ను పరిశీలించి, వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ రామగుండం కమిషనర్ శ్రీకాంత్, సీఈ శివానంద, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, సీడీపీవో అలేఖ్య, ఐకేపీ ఏపీఎం నర్సమ్మ, భవిత సెంటర్ నిర్వాహకురాలు సునీత, సంబంధిత అధికారులు ఉన్నారు.

అభ్యంతరాలను పరిష్కరించాలి

అంతర్గాం, సెప్టెంబర్ 10: భూసేకరణ అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఎన్టీపీసీ, సింగరేణి భూసేకరణ అంశంలో ఉన్న ఇబ్బందులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్‌లో ఎన్టీపీసీ యాష్‌పాండ్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాలను కలెక్టర్ పరిశీలించారు. భూసేకరణపై రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని సూచించారు. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అంతర్గాం తహసీల్దార్ రమేశ్ ఉన్నారు.

రామగిరి, సెప్టెంబర్ 10: సుందిళ్లలో సింగరేణి భూ సేకరణకు సంబంధించి పెండింగ్ ఉన్న ప్రాంతాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించారు. ఆర్జీ-1లో 49 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని, ఇదే గ్రామంలో ఉన్న 269 ఎకరాల ప్రభుత్వ భూమిని సింగరేణికి లీజుకు ఇచ్చామని తెలిపారు. ఈ భూముల్లో పొజిషన్‌లో ఉంటూ సాగు చేసుకుంటున్నట్లు కొందరు రైతులు అందించిన దరఖాస్తు మేరకు సర్వేకు కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట మంథని ఆర్డీవో హనుమా నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

సీఎంఆర్ అప్పగించని రైస్‌మిల్లర్లపై చర్యలు

పెద్దపల్లి, సెప్టెంబర్10: జిల్లాలో 2023 - 24 వానకాలం, 2023-24 యాసంగి సీజన్‌కు సంబంధించి పెండింగ్ సీఎంఆర్ డెలివరీ నిర్దిష్ట గడువులోగా అప్పగించని రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మంగళవారం పెండింగ్ సీఎంఆర్ డెలివరీపై సమీక్షించారు. రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సీఎంఆర్ అప్పగించకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రేషన్ షాపులను తనిఖీ చేస్తూ స్టాక్ వివరాలు పరిశీలించాలన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్10: కాంగ్రెస్ అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నదని, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఆ పార్టీ మోసపూరిత వాగ్దానాలను , ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో మంగళవారం బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత, సీనియర్ నాయకులు గోమాసే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, నాయకులు కందుల సంధ్యారాణి, సోమారపు లావణ్య, శిరాలపు పర్వతాలు, తంగేడ రాజేశ్వర్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్10: జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని సీపీఎం పెద్దపల్లి ఏరియా సీపెలిఅ్ల రవీందర్ కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌కు సీపీఎం నాయకులు మంగళవారం వినతి పత్రం అందించారు.పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డబ్బులు ఇవ్వకుంటే డాక్యుమెంట్ ముందుకు కదలడం లేదని ఆరోపించారు. నాయకులు ఆర్ల సందీప్, సురేశ్ పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ

పెద్దపల్లి, సెప్టెంబర్10: ప్రత్యేక అవసరాలు గల పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. భవిత సెంటర్ల నిర్వహణపై మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు..జిల్లాలోని మూడు భవిత సెంటర్లు, 14 ఈఆర్సీలకు తన ప్రత్యేక నిధుల నుంచి రూ. 30 వేల చొప్పున మంజూరు చేశామని తెలిపారు. భవిత కేంద్రాలకు వచ్చే పిల్లలందరికీ సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని డీఆర్డీవోను ఆదేశించారు. సమావేశంలో సహిత విద్యా సమన్వయకర్త అజీమ్ దుబీర్, శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు

జిల్లాలోని మహి ళా సంఘాలకు పాడి పశువుల యూనిట్లు, పౌల్ట్రీఫార్మ్ తదితర యూ నిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పశు సంవర్ధక శాఖ పరిధిలోని యూనిట్ల గ్రౌండింగ్‌పై కలెక్టరేట్‌లో సమీక్షించారు. పశుసంవర్ధక శాఖ సహకారంతో ఏర్పాటు చేయాల్సిన వాణిజ్య యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సంఘాలతో బల్క్ కూలింగ్ యూనిట్ల నిర్వహణకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బీ శంకర్, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 10 : నిత్య జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ దోహదపడుతుందని ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2024 కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆవిష్కరణలకు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ఉపయోగపడుతుం దన్నారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశ్, సురేశ్, రాజిరెడ్డి, డాక్టర్ నటరాజన్, ప్రభాకర్, స్వాతి, అశోక్, లక్ష్మీ, రమేశ్ పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి

గోదావరిఖని, సెప్టెంబర్ 10: ఏఐటీయూసీకి వచ్చిన సింగరేణి గుర్తింపు పత్రం హోదాలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్య ఆలస్యంతో గుర్తింపు పత్రం జారీలో జాప్యం జరిగిందన్నారు. గుర్తింపు సఘం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేస్తామన్నారు. ఇక్కడ నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు ఎంఏ గౌస్, ఎం చక్రపాణి, సిర్ర మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

బాకీ డబ్బుల కోసం ఒకరిపై దాడి

ముత్తారం, సెప్టెంబర్ 10: అడవి శ్రీరాంపూ ర్‌కు చెందిన నిమ్మతి శ్రీనివాస్ పై అదే గ్రామానికి చెందిన ఎరువుల వ